


2 లో

## త్వరలో పేదవాడి కడుపు నింపనున్న అన్నా క్యాంటిన్లు!

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 14 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 143

# మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన చంద్రబాబు

### - త్వరలో 16347 పోస్టుల భర్తీకి డియస్సీ నోటిఫికేషన్



అగ్ని న్యూస్,అమరావతి: ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు మెగా డీఎస్సీపై ఆయన తొలి సంతకం చేశారు. అనంతరం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రూ. 4వేలకు పింఛన్ పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన ఫైళ్లపై మొత్తం 5 సంతకాలు చేశారు.అంతకుముందు ఆయన, సతీమణి భువనేశ్వరి తో కలిసి సచివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 16,347 టీచర్ పోస్టుల తో త్వరలో డియస్సీ

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎన్నికల హామీ ప్రకారం ఆయన తన తొలి సంతకాన్ని డీఎస్సీ రిక్రూట్మెంట్ మీదనే చేశారు.మొత్తం 16,347 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

### వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుంటే
## విద్యా సంస్థల గుర్తింపు రద్దు




అగ్ని న్యూస్,అమరావతి: ఆంధ్ర ప్రదేశ్ లోని విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా స్కూల్ బస్సుల ఫిట్ నెస్ పై రవాణా శాఖ దృష్టి సారిస్తుంది. ప్రతి విద్యా సంస్థ యొక్క వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ యొక్క చెల్లుబాటు ప్రతి ఏటా మే 15వ తేదీ నాటికి పూర్తవుతుంది. స్కూల్ బస్సులు మరమ్మతులు చేయించుకుని ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాలి. ఈసారి ధ్రువపత్రం అందని వాహనాలతో పాటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రాలు లేకుండానే రోడ్లపైకి స్కూల్ బస్సులు. బస్సులకు తప్పనిసరిగా సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి. బస్సులు ఇంకా ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రాలు పొంద కుండా తిప్పితే శిక్షార్హులు. ఒకవేళ పొందితే ఫిట్నెస్ సర్టిఫికెట్ చూపించాలి.

### ఎమ్మెల్యే కందులను కలిసిన
## మండల అధికారులు




అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని గురువారం మార్కాపురం ఎంపీడీవో తోట చందన, డి ఎల్ డి ఓ సాయికుమార్ కార్యాలయ సిబ్బంది వి శ్రీనివాస్, కుందూరు రమణారెడ్డి, మండల పరిపాలన అధికారి అబ్దుల్ ఖాదర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చూడాలని సూచించారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth
14 శుక్రవారం , జూన్ 2024

## త్వరలో పేదవాడి కడుపు నింపనున్న అన్నా క్యాంటిన్లు!

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,పొదిలి: గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పేదలకు అన్నదానం కోసం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసారు.మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం రావడంతో మార్కాపురం తెలుగుదేశం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు.మళ్లీ పూర్వ వైభవం తేవడానికి ఎనలేని కృషి చేపడుతానని తెలిపారు. అన్న క్యాంటీన్లకు నిర్మాణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతకం పెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పొదిలి పట్టణంలో అన్నా క్యాంటీన్ నిర్మాణం దిశగాతెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అడుగులు వేస్తున్నారు.

## టీడీపీ నేతలకు గవర్నర్ పదవి?



అగ్ని న్యూస్,అమరావతి: బీజేపీ నుంచి టీడీపీ నేతలకు గవర్నర్ పదవి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. సీనియర్ నాయకుల్లో ఒకరినిగవర్నర్ గా చేసేందుకు చంద్రబాబు ఆలోచిస్తున్నారట.ఈ జాబితాలో మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడి పేర్లు ప్రధానంగావినబడుతున్నాయి. కాగా, ఎన్డీయేలో చంద్రబాబుకీలకంగా మారిన నేపథ్యంలో కీలక పదవులుదక్కుతాయని పార్టీవర్గాలు భావిస్తున్నాయి.

## హెూం గార్డ్ కాలనీలో నిత్యావసర సరుకుల పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణ శివారు ప్రాంతమైన హెూం గార్డ్ కాలనీలో సేవా భారతి ఆధ్వర్యంలో గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా 30 మందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మహిళలకు దుస్తులు , చిన్నారుల కోసం ఆట వస్తువులు అందచేశారు. వంటిని , ఇంటిని శుభ్రం గా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించాలని సూచించారు.కార్యక్రమంలో నగర సేవా ప్రముఖ్ బచ్చు రామకృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు మారవలసిందేనా?



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం నియోజకవర్గం మరో పులివెందుల. కానీ ప్రస్తుత పరిస్థితులలో వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా చంద్రశేఖర్ గెలిచినా కూడా ఇన్చార్జి రూపేనా ఉన్న అధికారపక్ష నాయకులు తమ హవా చాటుతున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని కార్యాలయాలలో తాను చెప్పిన వారికే బాధ్యతలు అప్పగించాలంటూ టీడీపీ ముఖ్య నేత ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని వారికి మస్టర్లను అందజేయవద్దని, పనులను చేయవద్దని సైతం వారికి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. దీనితో నియోజకవర్గంలో ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయి. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా ఎన్నికల అనంతరం పనులు నిలిచిపోవడం విశేషం. అధికారపక్షం బాధ్యతలు స్వీకరించడంతో పనులను ఏర్పాటు చేయవద్దని తాను బాధ్యతలు నిర్వహించిన అనంతరం పనులు ఏర్పాటు చేయాలంటూ సంబంధిత నాయకులు ఆదేశాలు జారీ చేయడంతో ఉపాధి హామీ పనులు నిలిచాయి. దీంతో నియోజకవర్గానికి చెందిన కూలీలు పనులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్టీలతో తమకు పనిలేదని సంబంధిత ఉపాధి అధికారులు చెప్పిన మేర తాము ఉన్న తమ పనులు నిర్వహిస్తామని అలా కాక అనవసరంగా అత్యవసరంగా పనులను నిలిపివేసి తమ కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసం అని కూలీలు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద నియోజకవర్గంలో ఉపాధి పనులు నిలవడంతో పనులు నిలిపివేయాలని సంబంధిత నాయకులు ఆదేశాలు జారీ చేసి ఉండడంతో కూలీలు మాత్రం ఇబ్బందులు పడుతున్న మాట మాత్రం వాస్తవం. గతంలో ఉన్న క్షేత్ర సహాయకులను తొలగించాలని తాము చెప్పిన వారికే బాధ్యతలు అప్పగించాలని ప్రస్తుత అధికార పక్షానికి చెందిన కొందరు సంబంధిత ఉపాధి కార్యాలయ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఉండడంతో అధికారులు పనులు నిలిపివేశారు. ప్రస్తుత అధికార పక్షానికి చెందిన క్షేత్ర సహాయకులు బాధ్యతలు స్వీకరిస్తేనే ఉపాధి పనులు చేపట్టాలని క్షేత్ర సహాయకులు మొత్తాన్ని తొలగించాలని ఆదేశాలు జారీ చేసి ఉండడంతో ప్రస్తుతం నియోజకవర్గంలో ఉపాధి పనులు నిలిచిపోయాయి దీనితో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అధికారులైన స్పందించి ఉపాధి పనులు చేపట్టాలని కూలీలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## రాయితీపై రైతులకు విత్తనాలు పంపిణీ

**- కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలి**

**- వ్యవసాయ అధికారి కే.బుజ్జి బాయి**



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలోని రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ శాఖ తరపున 50 శాతం రాయితీతో పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు రైతులకు అందజేశారు. మండలంలో ఇప్పటివరకు 6 కింటాలు జనుములు, 4 క్వింటాల పిల్లి పెసర్లు, 4 క్వింటాల్ జిలుగులు 50 శాతం సబ్సిడీ ద్వారా అందజేశామని, రైతులు ఇంకా ఎవరికైనా కావాలి అంటే వారికి దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రం కి వెళ్లి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ ద్వారా నమోదు చేయించుకొనిరాయితీ పోను మిగిలిన డబ్బులు చెల్లించిన యెడల విత్తనాలు వెంటనే తెప్పిస్తామని మండల వ్యవసాయ అధికారి కే.బుజ్జిబాయి తెలిపారు. జిలుగులు, జనుములు 50శాతం రాయితీ ద్వారా కేజీ 44 రూపాయలకి రావడం జరుగుతుందని, పిల్లి పెసర్లు 50 శాతం రాయితి ద్వారా కేజీ 67 రూపాయలకే అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఎట్టకేలకు త్రాగునీటి ట్యాంక్ శుభ్రం

## - అగ్ని కథనానికి స్పందించిన ఎంపీడీవో


అధ్వాన్నంగా త్రాగునీటి ట్యాంక్

- పట్టించుకోని పాలకులు

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని తంగిరాలపల్లి గ్రామ పంచాయితీలో మ సీదు వద్ద ఉన్న నీళ్ల ట్యాంకు అధ్వాన్నంగా మారింది. ట్యాంకు నుండి నీరు వృధా గా పోతున్నా దీనిని పట్టించుకునే నాథుడే లేడు. ఆ గ్రామానికి గతంలో జల జీవన్ పథకం క్రింద పైప్ లైన్ ఇంటింటికి కుళాయిలు మంజూరయ్యాయి. అరకొరగా ప నులు చేసి స్థానిక పాలకులు డబ్బులు స్వాహా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి జల జీవన్ పథకం కింద మంజూరైన బోరుని అదే గ్రామానికి చెందిన ప్రజాప్రతిని ధి తన ఇంటి పైకి పైపులైను వేసుకొని వాడుకోవడం పట్ల గ్రామంలో నిరసన వ్య క్తం చేస్తున్నారు.మరొక బోరు వేసి బిల్లు మంజూరు అయ్యేంతవరకు మాత్రమే నీరు ఇచ్చి తర్వాత దానిని పట్టించుకున్న దాఖలాలు లేవు అని ఆరోపణలు వినిపిస్తున్నా యి.గ్రామంలో ఉండే ప్రజలు నీటికోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం గ్రా గామంలో ఉన్న నీళ్ల ట్యాంకులను శుభ్రం చేసే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా గ్రా గామంలో ఉండే అన్నీ వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేసి మంచి నీరుని అందించా లని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఉండే ట్యాంకుల్ని శుభ్రం చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. జల జీవన్ పథకం క్రింద గ్రామంలో ఎన్ని బోర్లు మంజూరయ్యాయి, ఆ బోర్ల ద్వారా గ్రామంలో ఉండే ప్రజలకు నీరు అందుతుందా లేదా అని సంభందిత అధికారుల తో పూర్తిగా విచారించి నీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :





అగ్ని న్యూస్,పెద్దారవీడు:మండలంలోని తంగిరాల పల్లి గ్రామంలో త్రాగునీటి ట్యాంక్ అధ్వాన్నంగా తయారైంది. అధికారులు పట్టించుకోక పోవడం, పాలకులు స్పందించక పోవడం తో జనాలు నానా ఇక్కట్లు పడ్డారు. త్రాగు నీటి ట్యాంకు అప రిశుభ్రత పై అగ్ని న్యూస్ లో కథనం ప్రచురించారు. పత్రికలో వచ్చిన కథనాన్ని చ దివిన ఎంపీడీవో రాజ్ కుమార్ సంబంధిత పంచాయతీ సెక్రెటరీ, పారిశుద్ధ్య కా ర్మికులను అప్రమత్తం చేసి వెంటనే నీళ్ల ట్యాంక్ ను శుభ్రం చేయించి గ్రామ ప్రజల మన్ననలు పొందారు.అంతేకాక ఈయన ఎంపీడీవోగా పెద్దారవీడు మండలంలో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పత్రికలు, సామాజిక మధ్యమాల ద్వారా ఎటువం టి క్లిష్ట సమస్యలైన తన దృష్టికి వస్తే పరిష్కార మార్గం కోసం ప్రయత్నించడం ఆ యననైజం అని చెప్పవచ్చును.అధికారపక్ష నాయకుల లేక ప్రతిపక్ష నాయకుల ఎవ రైనాసరే వారు చెప్పే సమస్యలో స్పష్టత ఉంటే కచ్చితంగా దానిని పరిష్కరించడం ఆయన నైజం. ఎంపీడీవో రాజ్ కుమార్ పనితీరు వలన ఆయనను మండలంలోని అందరూ నాయకులు, అధికారులు, ప్రజలు ఆయనను అభినందిస్తుంటారు.

# నేడు ప్రజలకు అందుబాటులో తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేటి ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు ,టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇన్చార్జి ని కలవ వచ్చని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా అన్నదానం



అగ్ని న్యూస్,పెద్దారవీడు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు పంచాయితీ శివాపురం గ్రామంలో టిడిపి నాయకులు అన్నెం స త్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 మంది గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం బుధవారం రాత్రి నిర్వహిం చారు.ఈ సందర్భంగా గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ, రంగులు చల్లుకుంటూ ఉత్సా హంగా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరాజు గట్టు పంచాయతీ సర్పంచ్ మెట్టు లక్ష్మీదే వి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో న డిపిస్తారని అన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సమన్యాయం జరుగుతుందని అ న్నారు. కార్యక్రమంలో ఆనెకాళ పుల్లారెడ్డి, సి హెచ్ లక్ష్మిరెడ్డి, అన్నెం నాగేశ్వరరెడ్డి, మెట్టు వెంకట రామి రెడ్డి, శివా పురం 9వార్డు మెంబర్) సి హెచ్ మల్లికార్జున రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూరిగుడిసె కాలిపోయి నిరాశ్రయులైన మారిన బాధితులు

## - దాతల సహాయం కోసం ఎదురు చూపులు



అగ్ని న్యూస్,రాచర్ల

మండలంలోని ఆకవీడు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మరియమ్మ అనే మహిళకు చెందిన పూరి గుడి సె పూర్తిగా కాలిపోయింది. మంటల్లో ఇంట్లో ఉన్న సామాన్లన్నీ కాలిపోవడంతో పాటు కూలి పని చేసి దాచుకున్న డబ్బులు కొంత బంగారం వెండి వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. మరియమ్మకు ముగ్గురు కూతుర్లు, ఒక కొడు కు, భర్త కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందాడు.మరియమ్మ కూలి పనులకు వెళ్తేనే ఇల్లు గడుస్తుందని వెల్లడించింది విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు కాలిపోయి నిరాశ్రయులుగా మారామని పూర్తిగా రోడ్డుమీద పడ్డామని ఆవేద న వ్యక్తం చేస్తూ వెల్లడించింది.దాతలు ఎవరైనా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటుంది.ఎవరైనా దాతలు త మకు సహాయం అందించాలనుకుంటే 9949911348 ఫోన్ పే,గూగుల్ పే నంబర్ కు తోచినంత ఆర్థిక సహాయం అందించాలని మరియమ్మ కోరుకుంటుంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# డిప్యూటీ సిఎం కు పవన్ కు శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ సాదిక్



అగ్ని న్యూస్, మార్కాపురం: ఎన్ డి ఎ కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి

## - ఎస్సై మాధవరావు



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: ఒంగోలు - పొదిలి రోడ్డులో కొనకనమిట్ల ఎస్సై మాధవరావు గురువారం సాయంత్రం ద్విచక్ర వాహన తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా లైసెన్స్ పత్రాలను పరిశీలించారు. అనంతరం సరైన ధ్రువపత్రాలు లేని పలు వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనదారులకు ఆయన తెలియజేశారు.

# పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థి కిట్లు పంపిణీ



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థి కిట్లు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసినట్లు యంఈఓ లు పి.ఆంజనేయులు, మల్లూ నాయక్ లు తెలియచేశారు. విద్యార్థులకు సంబంధించి పాఠ్యపుస్తకాలు , నోట్ బుక్స్ , బ్యాగ్ లు ,బెల్ట్ లు పంపిణీ జరిగాయని, బూట్లు , యూనిఫాం రానున్న రెండు రోజులలో జిల్లా నుండి రాగానే పంపిణీ చేస్తామని తెలిపారు.మండలంలోని,57, ప్రాథమిక ,10 యు పి ఎస్ ,12 హై స్కూల్స్ మొత్తం 79 పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు తెలియచేశారు. విద్యార్థులు వచ్చిన వారికి వచ్చినట్లు కిట్లు పంపిణీ చేయాలని వాటిని సక్రమంగా ఉపయోగించే విధంగా విద్యార్థులకు,ఉపాధ్యాయులు సూచనలివ్వాలని, తెలియచేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ యం లు రమాదేవి, నందగోపాల్, సి ఆర్ యం టి లు, ఐ ఈ ఆర్ టి లు , పి టి ఐ లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్ బీ కే సిబ్బందికి డిజిటల్ గ్రీన్ పై అవగాహన



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో గల రైతు భరోసా సిబ్బందికి డిజిటల్గ్రీన్ ఈ మిర్చా సంస్థ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి మట్టి నమూనా తీసే విధానం దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మిరప పంటకు సంబంధించిన సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు రైతుల మొబైల్ ఫోన్ ద్వారా అందిస్తామని తెలిపారు. మిరప పంట కోత అనంతరం నాణ్యతా పరీక్షలు కూడా నిర్వహించి మార్కెటింగ్ లో సహకారం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి గ్రామం నుండి 20 మంది రైతులు మట్టి నమూనాలు సేకరించి వెంటనే వాటి ఫలితాలను రైతుల మొబైల్ ఫోన్ కు అందిస్తామని తెలిపారు. జనరల్ కేటగిరి రైతులకు 50 రూపాయల రుసుము, ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా మట్టి పరీక్ష ఫలితాలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్, ఉద్యాన అధికారి పి ఆదిరెడ్డి ఐదు మండలాల రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అధ్వాన్నంగా మురుగు కాల్వలు - పట్టించుకోని పురపాలకులు





అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయి. నెలల తరబడి మురుగు తీయక పోవడంతో నీరు నిలవ వుండి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. పట్టణంలోని ఎస్సీ బీసీ కాలనీలో గత కొన్ని నెలలుగా కాలువలు శుభ్రం చేయలేదు. కాలువలు పూడిపోయి మురుగునీరు రోడ్లమీదకి వస్తున్న పరిస్థితిని గమనించొచ్చు. అలాగే కాలువల మీద ఇతర కట్టడాలు కట్టడంతో నీరు ముందుకు పోయే పరిస్థితి కనిపించడం లేదు. దశాబ్దాల క్రితం కట్టిన కాలువలు కావడంతో కాలువ అంచులు పడిపోయి నీరు అక్కడే నిల్వ ఉంటున్న పరిస్థితి కూడా గమనించొచ్చు. దీంతో పందులు నివాసంగా మార్చుకొని అక్కడ జబ్బులకు కేంద్ర బిందువులయ్యాయి. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా పుర పాలకులు ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా పుర పాలకులు పట్టించుకోని మురుగు కాలువలను శుభ్రం చేయాలని ఎస్సీ బీసీ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి కే వి శేషిరెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని విత్తన దుకాణాలను దర్శి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ విత్తన దుకాణాలను తనిఖీ చేసి సరైన ధ్రువపత్రాలు లేకపోవడం వలన ఐదు లక్షల విలువగల విత్తన విక్రయాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు తప్పనిసరిగా విత్తన కొనుగోలుకు సంబంధించిన బిల్లులు ఇవ్వవలసిందిగా ఆదేశించారు.




V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)